## పాకిస్తానీలు హైదరాబాద్ నుండి ఎక్కడున్నా వెళ్లిపోవాల్సిందే





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


## కాజీపేటలో గులాబీ దళపతికి ఘనంగా పాలాభిషేకం





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 119 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 27 ఏప్రిల్ 2025


## విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం

- యువత రాజకీయాల్లోకి రావాలి
- అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్
- రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలికిన సిఎం తదితరులు



## ఇస్రో సెమీక్రయోజెనిక్ ఇంజిన్ హాట్ టెస్ట్ విజయవంతం



**తమిళనాడు,ఏప్రిల్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** తమిళనాడులోని మహేంద్రగిరి వద్ద ఇస్రో ప్రొపల్సన్ కాంప్లెక్స్ (ఐపిఆర్‌సి) వద్ద స్వల్పకాలిక సెమీ క్రయోజెనిక్ ఇంజిన్ హాట్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు ఇస్రో

వివరాలు 2లో

## యువతకు ఉపాధి అవకాశాల వృద్ధికి
# ప్రభుత్వ కృషి

☛యువజనులకు కని విని ఎరగని అవకాశాలకు ఇదే తరుణం

☛15వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ

☛రిక్రూట్లకు 51 వేల పైచిలుకు నియామక పత్రాలు పంపిణీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల వృద్ధి కొనసాగేలా తన ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నదని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల్లో రిక్రూట్లకు 51 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేసిన అనంతరం 15వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, యువజనులకు కనివిని ఎరగని అవకాశాల కల్పనకుఇదే తరుణమని అన్నారు. భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) చెప్పిందని, ప్రతి రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని మోడీ తెలియజేశారు. ఆటోమొబైట్, పాదరక్షల పరిశ్రమల్లో ఉత్పత్తి,



ఎగుమతి కొత్త రికార్డులు సృష్టించాయని, భారీ సంఖ్యలో ఉపాధి కల్పించాయని మోడీ వెల్లడించారు. తన ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పుల గురించి ప్రధాని

వివరాలు 2లో






# అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

- రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ
- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం
- పెట్టుబడులను ఆకర్శించేలా కార్యక్రమాలు
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,26(పీసీడబ్ల్యూ న్యూస్):**సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు– రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం– వైవిద్యం,

వివరాలు 2లో

## నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక

☛భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు

☛25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా

☛కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి

☛కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కెటిఆర్



**హైదరాబాద్,26(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొంతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు.ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా

వివరాలు 2లో

## కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

- ఎదురు కాల్పుల్లో 28 మంది మావోల హతం?



**ములుగు,ఏప్రిల్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలం గాణ –ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఐదు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ కీలక నేతలు హిడ్మా, దేవా టార్గెట్‌గా జరుగుతున్న

వివరాలు 2లో

## సీతారామ ప్రాజెక్టుకు
# కేంద్రం అనుమతి

☛తెలంగాణ చరిత్రలో కీలక అభివృద్ధి☛మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** సీతారా మ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని.. సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. ముంపు నష్టం.. ప్రొ–టె–క్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు

వివరాలు 2లో



## బిఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కేసు

- తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్,ఏప్రిల్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిలు నకిలీ వీడియోలను విడుదల చేశారని.. వారిపై చర్యలు

వివరాలు 2లో

# గులాబీమయమైన ఓరుగల్లు

☛రజతోత్సవ సభకు సిద్ధమైన ఎల్కతుర్తి☛భారీగా ఏర్పాట్లు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**వరంగల్,ఏప్రిల్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ నగరం గులబీమయంగా మారింది. ఎక్కడ చూసి నా గులాబీ జెండాలు రెపరెపలాడుతున్నా యి. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి.. ప్రత్యేక తెలం గాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 14 ఏళ్ల పాటు– సుదీర్ఘంగా పోరాటం చేసి.. ఎన్ని అవమానాలు ఎదురైనా.. ఉద్యమమే ఊపిరిగా.. రాష్ట్రాన్ని సాధించుకోవాలన్న కసితో పోరాడి చివరకు తెలంగాణ రాష్ట్ర సమితి అనుకున్నది సాధించిం ది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27వ తేదీన కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. ఈ గులాబీ పార్టీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఇక, 2022లో టీఆర్ఎస్‌ను కేసీఆర్.. భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్న ఈ కారు పార్టీ ఆవిర్భవించి 27 నాటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో రజతోత్సవ సభను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో ఆదివారం

వివరాలు 2లో

# విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం

- **యువత రాజకీయాల్లోకి రావాలి**
- **అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది**
- **భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్**
- **రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలికిన సిఎం తదితరులు**

**హైదరాబాద్,ఏప్రిల్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** విద్వేష రాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు. హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మే.. మహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు- వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. ' ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి



పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు' అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు- రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు. భారత్ సమ్మిట్-2025కు నిన్ననే రావాల్సి ఉండే.. కానీ, కాశ్మీర్ కి వెళ్లాను.. క్షమించండి.. ఈ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. ఇక, రాజకీయాల్లో కొత్త జనరేషన్ రావాలి.. ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయి.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు అని ఆయన తెలిపారు. ఇక, భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచా.. కన్యాకుమారి నుండి పాదయాత్ర మొదలు పెట్టా.. 10 రోజుల తర్వాత చూస్తే నాతో పాటు నడిచే వారి సంఖ్య పెరిగిపోయింది.. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. సగం దూరం నడిచేటప్పటికి నేను గతంలో లాగా లేను.. ప్రజలతో ఎలా మాట్లాడాలో.. వారి సమస్యలు ఎలా వినాలో నేర్చుకున్నా.. నేను గతంలో ఎప్పుడూ ప్రజలపై ఉన్న ప్రేమను వ్యక్తపరచలేదు అని రాహుల్ గాంధీ వెల్లడించారు. కానీ, ఈ పాదయాత్రలో నేను ప్రజలపై నా ప్రేమను వ్యక్త పరచగలిగాను అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. నేను ఎప్పుడైతే ప్రజలపై నా ప్రేమను వ్యక్తపరిచానో అప్పటినుంచి అందరూ స్పందిస్తున్నారని తెలిపారు. యాత్రలో కొన్ని సార్లు స్టక్ అయ్యాను.. అప్పటి నుంచి నన్ను చాలా మంది ఇష్టపడటం మొదలు పెట్టారు.. ఓ చిన్న అమ్మాయి వచ్చి లవ్ యూ అని చెప్పింది.. ఆ తర్వాత నేను కూడా నా ఇష్టాన్ని ఎక్స్ ప్రెస్ చేస్తూ వచ్చాను అన్నారు. శుక్రవారం ప్రారంభం అయిన 100 దేశాలకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మిట్ చివరి రోజున ఈ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అంతకు ముందు విమానాశ్రయంలో ఆయనకు సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు స్వాగతం పలికారు.

## అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

(మొదటి పేజీ తరువాయి)

పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హెచ్‌ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టు-కున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు- రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు- ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టు-బడులు తెచ్చాం.. మహిళలను కోటీ-శ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టు-కున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళ్తున్నాం..ఆర్టీసీలో మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పరిధి పెంచాం.. ఏడాదిలో రూ. 1000 కోట్లు- ఖర్చు చేశాం.. మూసి నదిని పునరుజ్జీవం చేసేందుకు కృషి చేస్తున్నాం.. మూసి పెద్ద ఎట్రాక్షన్ కాబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాల వృద్ధికి ప్రభుత్వ కృషి

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావిస్తూ, దేశీయ జల మార్గాల ద్వారా సరకుల రవాణా 2014లోని 18 మిలియన్ టన్నుల నుంచి 145 మిలియన్ టన్నులకు పెరిగిందని, జాతీయ జలమార్గాలు ఐదు నుంచి పదికి, వాటి నిడివి 2700 కిమీ నుంచి 5000 కిమీకి చేరుకున్నాయని తెలియజేశారు. వృద్ధి సమ్మిళితం కావడమే భారీ హైలైట్ అని, మహిళల భాగస్వామ్యం ప్రతి రంగంలో పెరిగిందని ప్రధాని చెప్పారు. ఈ ఏడాది యుపిఎస్‌సి పరీక్షలో ఐదుగురు అగ్రశ్రేణి అభ్యర్థుల్లో ముగ్గురు మహిళలని, 90 లక్షల స్వయంసహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జిలు)లో పది కోట్ల మందికి పైగా మహిళలు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. భారత మహిళా శక్తి అధికార యంత్రాంగం నుంచి రోదసి, వైజ్ఞానిక రంగాలలో కొత్త పుంతలు తొక్కుతున్నదని, గ్రామీణ మహిళల సాధికారతపై కూడా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరిస్తోందని ఆయన చెప్పారు. ఈ దశాబ్దంలో టెక్నాలజీ, డేటా, ఆవిష్కరణల రంగాల్లో భారత వృద్ధికి యువత దోహదంచేసిందని, రియల్ టైమ్ డిజిటల్ లావాదేవీల్లో దేశం అగ్రగామిగా ఉందని మోడీ తెలియజేశారు. దేశ నిర్మాణానికి యువత చురుకుగా తోడ్పడుతుండగా దేశం శీఘ్రగతిన అభివృద్ధి చెందుతున్నదని, ప్రపంచ వేదికపై గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. దేశంలోని యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు వృద్ధి చెందేందుకు తన ప్రభుత్వం ప్రతి ఒక్క చర్యా తీసుకుంటున్నదని మోడీ చెప్పారు. స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి పథకాల గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, అవి యువతకు కొత్త అవకాశాలు సృష్టిస్తున్నాయని, వారి ప్రతిభ ప్రదర్శనకు బహిరంగ వేదిక అవుతున్నాయని తెలిపారు.

## నేడు వరంగల్‌లో బిఆర్‌ఎస్ వజ్రోత్సవ వేడుక

(మొదటి పేజీ తరువాయి)

ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించ బోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలం గాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు-కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు-, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు- చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనా లను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీ-ర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది.. రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

(మొదటి పేజీ తరువాయి)



ఈ ఆపరేషన్‌లో మూడు రాష్ట్రాల నుంచి 20 వేల మందికి పైగా బలగాలు పాల్గొన్నాయి. ఈ క్రమంలోనే శనివారం ఉదయం కర్రెగుట్టలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మరణించారని ప్రచారం సాగుతోంది. అయితే, ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. కర్రెగుట్టలో సుమారు వెయ్యి మంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. గుట్ట సమీపంలోని ప్రజలు బయటకు రావద్దని ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఇక మావోయిస్టుల కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సాయంతో ఏజెన్సీని భద్రతాబలగాలు జల్లెడ పడుతు న్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనులు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా, భద్రతా సిబ్బందికి 8 హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీటిని సరఫరా చేస్తున్నారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఉసురు పోలీసుస్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట అడవుల్లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. అడవుల్లో వరుసగా ఐదో రోజు గాలింపు చర్యలు కొనసాగు తున్నాయి. ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. పక్కా సమాచారం తో మావోయిస్టుల కోసం భదద్రతాబలగాలు విస్తృతంగా ఈ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. గంజపర్తి, నంబి, పూజారికాంకేర్, భీమవరంపాడు, కస్తూరిపాడు ప్రాంతాల్లో వ్యాపించిన కర్రెగుట్ట అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. గల్గామ్ కొండపై జరిగిన ఐఈడీ పేలుడులో ఒక డీఆర్జీ జవాన్ గాయపడ్డాడు. నాలుగు వైమానిక దళ హెలికాప్టర్లతోనూ భద్రతా బలగాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. దీంతో కర్రెగుట్ట అడవుల సమీప గ్రామాల్లో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. రోజంతా కాల్పులు, బాంబు పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

## గులాబీమయమైన ఓరుగల్లు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించబోతున్నారు. ఈ రజతోత్సవ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కారు పార్టీ.. తన బలం, బలగాన్ని అధికార పార్టీకి మాత్రమే కాకుండా దేశమంతా మరోసారి చూపించాడా నికి సిద్ధమైంది. ఇందు కోసం 1,213 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మరో 154 ఎకరాల్లో ప్రధాన వేదికను సిద్ధం చేశారు. సుమారు 500 మంది ముఖ్య నేతలు కూర్చునేలా భారీ వేదికను తయారు చేశారు. అలాగే, వాహనాల పార్కింగ్ కోసం 1,059 ఎకరాల్లో విశాలమైన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ కేటాయించింది. అలాగే, సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు- చేశారు. సుమారు 10 లక్షల వాటర్ బాటిల్స్, 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు-, 6 అంబులెన్స్‌లు, 12 వైద్య శిబిరాలు, 1,200 తాత్కాలిక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు- చేశారు. ఇక, పార్కింగ్ కోసం 2,000 మంది వాలంటీ-ర్లు నిరంతరం విధులు నిర్వహించనున్నారు. అంతేకాదు.. విద్యుత్ సమస్య రాకుండా 250 జనరేటర్లను ఏర్పాటు- చేశారు. ఇక, ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలి రానున్నారని పార్టీ నేతలు తెలియజేస్తున్నారు. అందుకు తగ్గట్టు-గానే.. 3000 ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకుంది. ఈ బస్సులే కాకుండా.. డీసీఎంలు, ట్రాక్టర్లు, కార్లు, వ్యాన్లు ఇలా వేల సంఖ్యలో ప్రైవేట్ ట్రావెల్స్‌లతో జనాలను వరంగల్ సభకు తరలించనున్నారు. అయితే, చాలా రోజులుగా ఫామ్ హౌస్ కే పరిమితమైన గులాబీ దళపతి కేసీఆర్ చేయబోయే ప్రసంగం గురించి రాష్ట్ర ప్రజలు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన, పథకాల అమలు, కాంగ్రెస్ నేతల విమర్శలు ఇలా అన్నింటిపై ఆయన ఎలా రియాక్ట్ అవుతారోనని అందరు ఎదురు చూస్తున్నారు. రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేసేలా, భవిష్యత్తులో పార్టీ అనుసరించాల్సిన ప్రణాళికలను కూడా ఇదే వేదిక నుంచి కేసీఆర్ వివరించే అవకాశం ఉందని సమాచారం.

## ఇస్రో సెమీక్రయోజెనిక్ ఇంజిన్ హాట్ టెస్ట్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించింది. గత మార్చి 28న మొదటి క్రయోజెనిక్ ఇంజిన్ హాట్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించగా, ఇది రెండో టెస్ట్. సెమీక్రయోజెనిక్ ఇంజిన్ టెస్ట్ కార్యక్రమాన్ని పరీక్షించడంలో ఇదో మైలురాయిగా ఇస్రో అభివర్ణించింది. కేవలం 3.5 నిమిషాల వ్యవధిలోనే ఈ పరీక్ష జరిగిందని పేర్కొంది. అన్ని యాంత్రిక వ్యవస్థలను పరీక్షించడమైందని తెలియజేసింది. ఈ సమయంలో ఇంజిన్ విజయవంతంగా ఇగ్నైట్ అయిందని, 60 శాతం తన పవర్ స్థాయిలో సక్రమంగా నిర్వహించడమైందని తెలిపింది. తక్కువ, ఎక్కువ ఒత్తిడితో టర్బో పంపులు పనిచే యడం, ప్రీబర్నర్, నియంత్రణ వ్యవస్థలు తదితర కీలకమైన వ్యవస్థలను నిర్వహించడం, ఇస్రో వివరించింది.

## పాకిస్తానీలు హైదరాబాద్ నుండి ఎక్కడున్నా వెళ్లిపోవాల్సిందే

**- లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి**

**- పోలీస్ శాఖ ఆదేశాలు**



**హైదరాబాద్,ఏప్రిల్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోంశాఖ ఆదేశాలతో పలు రాష్ట్రాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న పాకిస్థానీయులను గుర్తిస్తున్నారు. హైదరాబాద్లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీసులను అందజేశారు. వారు షార్టర్మ్ వీసాలతో ఉంటున్నట్లు గుర్తించారు. రేపటిలోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్లో మొత్తం 213 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నా మన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై బీఆర్ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తు న్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు- పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్థం అవుతోం దన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడి గడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు- దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమీక్ష చేస్తామన్నారు. బీఆర్ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్‌డీఎస్‌ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్‌డీఎస్‌ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి స్పష్టం చేశారు.

## బిఆర్‌ఎస్ నేతల వ్యాఖ్యలపై కేసు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలంటూ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. దీంతో గతేడాది మే 25న వారిద్దరిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే, తాజాగా ఈ కేసును కొట్టేయాలని కోరుతూ కెటిఆర్, జగదీశ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.న్యాయస్థానం విచారణ చేపట్టగా.. వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి కెటిఆర్, జగదీశ్ రెడ్డిలు వ్యాఖ్యలు చేయలేదని.. రాజకీయ కక్షసాధింపులో భాగంగా కేసు నమోదు చేశారని..కాబట్టి ఈ కేసును కొట్టివేయాలని పిటిషనర్ల తరఫున న్యాయ వాది వాదనలు వినిపించారు. దీంతో పోలీసు లు, తీన్మార్ మల్లన్నకు కోర్టు నోటీ-సులు జారీ చేసిందది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని వారిని ఆదేశించింది. తదుపరి విచారణ జూన్ 13కు హైకోర్టు వాయిదా వేసింది.



# రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడమే ప్రభుత్వ లక్ష్యం

**• వరంగల్ జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు**





**ఖానాపూర్, ఏప్రిల్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** అశోక్ నగర్ మరియు అయోధ్య నగర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తక్కల్లపల్లి రవీందర్ రావు,ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలో ఎంఏసిఎస్ కి చెందిన కాకతీయ రైతు సంఘం మరియు అయోధ్యనగర్ గ్రామంలో ఎంఏసిఎస్ అయోధ్య నగర్ రైతు సంఘల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రవీందర్ రావు ఈ సందర్భంగా తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాల్సిన అవసరం ఉందని,అందుకే తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు క్వింటాకు 2320 రూపాయల గిట్టుబాటు ధరను చెల్లిస్తోందని,దానితో పాటు ఒక క్వింటాకు 500 రూపాయల బోనస్ ను ఇస్తోందని అన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని స్థానిక సంఘాల ద్వారా ఏర్పాటు చేయబడిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని, అలాగే ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను పొందాలని కోరారు. తెలంగాణలో రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని,అందుకే రాష్ట్రం లోని రైతులందరికీ 2లక్షల లోపు ఉన్న ఋణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులందరూ అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం, తాలు, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అశోకనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ ఏఎంసి డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపని అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ రావు బీసీ సెల్ అధ్యక్షులు కాదురు సారయ్య కదులు సమ్మయ్య బొంపల్లి అనిల్ రావు ఏఈఓ నాగరాణి, కొంతం రాజు సీనియర్ నాయకులు ఇరుకు ప్రభాకర్ రావు ఇరుకు సాగర్ రావు ఎససి సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునీందర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొడ్ల మురళి గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండి సంజీవ బుర్ర మురళి బానోత్ మల్లేష్ బానోతు విజయ్ అలవాల రమేష్ వివిధ పార్టీల నేతలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన మాజీ కౌన్సిలర్ పూర్ణ చారి

**• కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు..**



**పరకాల, ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మున్సిపాలిటీ 9వ వార్డులో నిరు పేద కుటుంబానికి చెందిన గుమలాపురం సారయ్య అనారోగ్యంతో మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకున్న స్థానిక 9 వ వార్డు తాజా, మాజీ కౌన్సిలర్, బిజెపి ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి శనివారం వారి ఇంటికి వెళ్లి 50 కిలోల బియ్యం, నిత్యవసర వస్తువులతో పాటు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తన వార్డు ప్రజలు కష్టాల్లో ఉంటే వెంటనే ఆదుకునే ఆపద్బాంధవుడు 9వ వార్డు కౌన్సిలర్ పూర్ణ చారి అని కాలనీవాసులు అభినందించారు. పూర్ణాచారి వెంట సారయ్య భార్య గుమలాపురం, వీరాస్వామి, రవితేజ కడారి నాని, లక్ష్మి, ఈశ్వరమ్మ, రాజేశ్వరి, సీత, వార్డు ప్రముఖులు మార్త బిక్షపతి, దార్న నారాయణదాసు, దాసరి వెంకన్న, సంఘ నరేష్, బూర వెంకటేశ్వర్లు, వావిలాల రాజయ్య, సామల బిక్షపతి, తదితరులు ఉన్నారు.

# కాజీపేటలో గులాబీ దళపతికి ఘనంగా పాలాభిషేకం

**• బి.ఆర్.ఎస్ పార్టీ అర్బన్ జిల్లా**

**మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో...**



**హనుమకొండ, ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట చౌరస్తాలో బి.ఆర్.ఎస్ పార్టీ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి పాలాభిషేకం తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, గబ్బెటా శ్రీనివాస్ మాట్లాడారు.కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాజీపేట బి.ఆర్.ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ హాజరై మాట్లాడుతూ 24 ఏళ్ల ప్రస్థానం ముగించుకొని 25 వసంతలోకి అడుగు పెడుతూ నా సందర్భంలో కాజీపేట చౌరస్తాలో తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ చరిత్రలో నిలిచారన్నారు. 24 సంవత్సరాల క్రితం ఏకైక నినాదంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుటకు పోరాటం చేసి సాధించిన ముఖ్యమంత్రిగా దేశంలో నెంబర్ వన్ గా అభివృద్ధి సాధించిన ఘనత కెసిఆర్ ది అని, నేడు ఎలుకతుర్తి లో జరిగే 25వ రజోత్సవ సభను విజయవంతం చేయాలని సభలు సమావేశాలు పెట్టడం బి. ఆర్.ఎస్ పార్టీకి కొత్త ఏం కాదని, ఎంతోమంది కొందరు నీచ బుద్ధితో మాట్లాడుతున్నారని విమర్శించారు. వారికి ఈ 25వ రజతోత్సవ సభ ద్వారా తెలంగాణ ప్రజలే వారికి బుద్ధి చెప్తారని అలాంటి అవాకులు చేవాకులు పలికే చోటామోటా నాయకులకు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అర్బన్ నాయకులు ఎండి అఫ్జల్, 47వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, నయీం జుబేర్, మాచర్ల ప్రభాకర్, కొంద్ర శంకర్, గబ్బెట కరుణ్, ఇమ్మడి రవి, సిరిపాక కుమార్, మైలారం శంకర్, దువ్వ నరేష్, మరియాల కృష్ణ, ఎండి మతిన్, గాజుల విజయ్, కందుకూరి విజయ్ రాబర్ట్, దూపెల్లి శివ వరప్రసాద్, ఆదిత్య, సందీప్, జన్ను శంకర్ రావుల దయసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**• రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి • ఎల్ఆర్ఎస్ క్రమబద్దీకరణ పొడిగించిన ప్రక్రియను వేగవంతం చెయ్యాలి • జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**మహబూబాద్ జిల్లా, ఏప్రిల్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల సర్వే, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల మండలాల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ సంబంధిత అధికారులు,అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, లతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను నేరవేరుస్తోందని పేర్కొన్నారు. మోడల్ హౌస్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అలాగే బేస్మెంట్ కట్టడం పూర్తైన వాటికి సంబంధించి ఇంటి బేస్మెంట్ చిత్రాలను తీసి యాప్ లో నమోదు చేయాలని, తదుపరి నిర్మాణానికి రూ. లక్ష మంజూరు చేయాలని తెలిపారు.క్షేత్ర స్థాయిలో సర్వే పక్కా సమాచారం సేకరించాలని, అర్హులైన లబ్ధిదారులు లిస్ట్ సిద్ధం చేయాలని సూచించారు.వెరిఫికేషన్ ఫామ్ ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా పక్కా సమాచారం వ్రాయాలని అన్నారు,ఇందిరమ్మ కమిటీ ప్రకారం కేటాయించిన జాబితా కచ్చితంగా క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు.క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వేను ప్రత్యేక అధికారులు సూపర్వైజ్ చెయ్యాలని ప్రతీ రోజూ నివేదికలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా దరఖాస్తులను పరిశీలించి, యూనిట్స్ ప్రకారం వేరు వేరు గా సిద్ధం చేయాలని సూచించారు,ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ పొడిగించిన ప్రక్రియను వేగవంతం చేయాలనీ ఫీజు చెల్లించిన వారికి ప్రోసిడింగ్ కాపీలు మంజూరు చేయాలని, మిగిలిన వారికి స్వయంగా ఫోన్, చేసి పొడిగించిన ఎల్ఆర్ఎస్ పథకం సబ్సిడీని వినియోగించుకోనేల చర్యలు తీసుకోవాలన్నారు,ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, గృహ నిర్మాణ పీడీ రాజయ్య, డీఆర్డిఓ పిడి మధుసూదన్ రాజు, డీసీఓ వెంకటేశ్వర్లు,బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, మండలాల ప్రత్యేక్య అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే, తల్లిదండ్రులకు శిక్ష ఖాయం...

**• చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికపండ్ల అశోక్ కుమార్**

**కురవి, ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే వారి తల్లిదండ్రులు సెక్షన్ 199A మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారము శిక్షార్హులని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరిక పండ్ల అశోక్ పేర్కొన్నారు. శనివారం నాడు కొరివి నుండి ఖమ్మం వెళ్లే దారిలో గురుకులం వద్ద పోలీసుల ఆధ్వర్యంలో 18 సంవత్సరాలలోపు పిల్లల బైకు వాహన చెకింగ్ కార్యక్రమంలో డాక్టర్ అశోక్ పోలీసులతోపాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాల లోపు విద్యార్థులు బైక్ నడపడాన్ని గమనించి వారికి, తల్లిదండ్రులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి ఇంకొకసారి ఈ తప్పులు జరగకుండా వారిచే క్షమాపణ లెటరు తీసుకున్నారు. కౌమార దశలో ఉన్న విద్యార్థులు వెనుక అమ్మాయిలు కూర్చోవడంతో వారి వయసులో ఉండే అత్యంత ఉత్సాహంతో వాహనాలను నడుపుతూ తాత్కాలిక ఆనందాన్ని పొందుతు ప్రమాదాలకు గురవుతున్నారని, తద్వారా నిజమైన ఆరోగ్య సమస్యలు ఉన్న పేషంట్స్ వారికి సరైన సమయంలో సేవలు జరగడం లేదని పేర్కొన్నారూ. వీరికి వాహనాలు ఇవ్వడం వంద శాతం తల్లిదండ్రుల తప్పేనని, కావున తల్లిదండ్రులకు మాత్రమే శిక్షపడేలా చట్టాలు రూపొందించారని తెలిపారు. కావున ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో 18 సంవత్సరాల లోపు ఉన్న మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కురివి పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ. వెంకన్న ,హెడ్ కానిస్టేబుల్ ఉపేందర్, కానిస్టేబుల్ లు వీరన్న, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ సభను విజయవంతం చేద్దాం

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప**



**టేక్మాల్, ఏప్రిల్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేకత వరంగల్ వేదికగా ఎండగట్టాలని సూచించారు. 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని టేక్మాల్ మండల వ్యాప్తంగా గులాబీ జెండా ఎగురవేయాలని పార్టీ శ్రేణులను కోరారు.

# ఉగ్ర దాడుల వల్ల దేశ ప్రజలు శోకసముద్రమై ఉంటే.. సభ అవసరమా..!?

**- టీ-పీసీసీ సంయుక్త కార్యదర్శి సయ్యద్ రజాలి**



**హనుమకొండ, ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** పహల్గం ఉగ్రవాదుల దాడితో యావత్ భారతదేశం శోక సముద్రమై అల్లాడుతుంటే ఒక దిక్కు ప్రజలు రోడ్లపై కొవ్వొత్తుల నిరసన తెలుపుతుంటే.. ఉగ్రవాదుల దాడిలో తమ కుటుంబాలలో పెద్దదిక్కులు కూలిపోయి రోడ్ల మీద పడి ఏడుస్తుంటే యావత్ భారతదేశం రోడ్లపై నిరసనలు తెలుపుతుంటే.. తెలంగాణలో మాత్రం బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ చేయడం ఎంతవరకు సబాబు అని టీ-పీసీసీ సంయుక్త కార్యదర్శి సయ్యద్ రజాలి ఒక ప్రకటనలో విమర్శించారు. నేడు జరగబోయే టిఆర్ఎస్ సభ తెలంగాణ ప్రజలు బహిష్కరించాలని, దేశం మొత్తం శోక సముద్రంలో మునిగిపోయింది, మీరు మాత్రం సంబరాలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఈ సమయంలో తెలంగాణ అమరవీరుల ఆత్మలు శోభిస్తాయని విచారం వ్యక్తం చేశారు.

# మాజీ ఎంపీ తనయుడి వివాహా వేడుకకు హాజరైన గులాం అహ్మద్...





**కరీంనగర్ జిల్లా, ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్ర ఎంఐఎం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, ఔరంగాబాద్ మాజీ పార్లమెంటు సభ్యుడు సయ్యద్ ఇంతియాజ్ జలీల్ తన యుడు బిలాల్ జలీల్ వివాహ రిసెప్షన్ ఔరంగాబాద్ నగరంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ రిసెప్షన్ వేడుకకు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులామ్ అహ్మద్ హుస్సేన్ హాజరై వరుడికి ఆశీస్సులు అందజేశారు మాజీ ఎంపీ ఇంతియాజ్ జలీల్‌ను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

# బ్యాటరీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులు..

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ బ్యాటరీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోజమ్మూ కాశ్మీర్ లోని పహల్గామలోని పర్యాటకులపై పాకిస్తాన్ తీవ్రవాదులు చేసిన దాడుల వలన చనిపోయిన పర్యాటకులకు కొవ్వొత్తులతో కరీంనగర్ లోని కమాన్ సర్కిల్ దగ్గర నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది విజయ్ భాస్కర్, ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు కంకణాల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్, కార్యదర్శి అప్రోచ్ కాజా పాషా, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాలలో మెరిసిన పేదోడి బిడ్డ...

**- రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు**




**గద్వాల,ఏప్రిల్26(పీసీడబ్ల్యూ న్యూస్):** తండ్రి కారు డ్రైవర్. తల్లి సాధారణ గృహిణి. పెరిగింది పక్కా పేదరికంలో, అయితే ప్రతిభ చాటుటకు ఇవేవీ అడ్డంకులు కావని నిరూపించింది ముస్కాన్ బేగం.గద్వాల పట్టణం రాఘవేంద్ర కాలనీకు చెందిన కారు డ్రైవర్ అచ్చుగట్ల దౌవలత్ కూతురైన ముస్కాన్ బేగం ఈ రోజు వెలువడిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 1000/994 (బైపిసి) మార్కులు సాధించి రాష్ట్రస్థాయి టాపర్లలో ఒకరిగా నిలిచారు.చిన్నప్పటి నుండే చదువుల్లో చురుకైన విద్యార్థి ఉన్న ముస్కాన్ 1 నుండి 10వ తరగతి వరకు స్థానిక ప్రభుత్వ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో చదివింది. ఇంటర్మీడియట్ గద్వాలలోని ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (TMRIES)లో చదివి అద్భుత ఫలితాలతో తన కళాశాలలో మరియు కుటుంబంలో ఆనందాన్ని నింపింది.

# రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేద్దాం రండి!

**- తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా సంఘాలు**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఏప్రిల్ 26,(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా, కుల సంఘాల ఆద్వర్యంలో ఈనెల 29 న మహబూబాబాద్ వి ఆర్ ఎన్ గార్డెన్ లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు ముఖ్య అథిదిగా ఎం ఎల్ సి అద్దంకి దయాకర్ హాజరవుతారు వారితో పాటు ప్రభుత్వ విప్ డోర్నకల్ యం యల్ ఏ డా.రాంచందర్ నాయక్, ఎం పి, బలరాంనాయక్, ఎం ఎల్ సి, రవీందర్ రావు, యం యల్ ఏ భూక్య మురళినాయక్, కవి జయరాజ్, టిజీవో నేత హరికోట్ల రవి లు హాజరవుతారు.ఈసందర్బంగా ఎం ఎల్ సి దయాకర్ కు ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేయడమైనది! ఈ సదస్సు కు మహబూబాబాద్ బార్ అసోసియేషన్ లో సంబందిత కరపత్రాలను విడుదల చేయాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జేఏసీ నయకులు చుంచు శ్రీశైలం రాజ్యాంగ పరిరక్షణ కోసం అన్ని వర్గాలు ఒకటి కావాలని కోరారు. బార్ అద్యక్ష,కార్యదర్శి ప్రేమ్ చందర్, జంగా సిధార్థ, మహేందర్, ప్రవీణ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ దాడుల్లో ఇద్దరి అరెస్ట్

**పరకాల, ఏప్రిల్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ని గీసుకొండ మండలం జాన్ పాక లో శనివారం దాడులు నిర్వహించి గుడుంబా అమ్ముతున్న ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి (25) లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, గుడుంబా తయారీ కై నిల్వ ఉంచిన (300) లీటర్ల చక్కెర పానకం ను ధ్వంసం చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై వై. జ్యోతి సిబ్బంది శ్రీనివాస్, రవీందర్, విజయ్ కుమార్, పృథ్వి,శ్రీనాథ్, ప్రశాంత్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన అందరికి రేషన్ కార్డ్స్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది: అబ్దుల్ రెహమాన్




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ ప్రజల పక్షాన మరియు యూత్ కాంగ్రెస్ పక్షాన గత 10 సంవత్సరము బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు తెల్లరేషన్ కార్డు మరియు ఉన్నారషన్ కార్డు లో పిల్లల పేర్లు చేర్చుటకు ప్రజలను చాలా ఇబ్బంది పెట్టినారు. ఈరోజు పెద ప్రజల ఆశ పూర్తి అయింది అర్హులైన అందరికి రేషన్ కార్డ్స్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రజల అవసరాలను దృష్టిలో వుంచుకొని తెలంగాణ ప్రజల అవసరాలను తీర్చిన తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డికి మరియు డూప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి, సివిల్ సప్లై మినిస్టర్ ఉత్తమ్ కుమారరెడ్డికి మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ కి, దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, మనకుండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకి ధన్యవాదములు తెలుపుతున్నమని మాజీ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ అన్నారు.

# చైత్యభూమి ఉద్యమ యాత్రలో నారాయణపేట్ వాసులు



**ముంబై, ఏప్రిల్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జిల్లా నారాయణపేట్, మండలం మక్తల్, గుడిగండ్ల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం (అయుసం) కార్యకర్తలు చైత్యభూమిని సందర్శిం చారు. శుక్రవారం సాయంత్రం ముంబైలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చారిత్రాత్మక సమాధిఐన చైత్యభూమికి గుడిగండ్ల 13మంది యువటీం వచ్చి ఘనంగా నివాళి అర్పించారు. వారికి తోడుగా స్థానిక డైనమిక్ బీజేపీ యువనేత మేకల హనుమంతు బోయ అతిథులకు పేరుపేరున "నీలి కండువా" కప్పి జైభీం నినాదంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆ ఊరి అంబేద్కరైట్ మిషనరీ టీచర్ హనుమంతు మాట్లాడుతూ చైత్యభూమిని సందర్శించడం తమ జీవితం ధన్యమైందన్నారు. బాబాసాహెబ్ స్ఫూర్తితో తాము ఆయన సిద్ధాంతాన్ని విస్తరింపజేయడం, బహుజన రాజ్యాధికార ఉద్యమం మరింత ముందుకు తీసుకెళ్తామని చైత్యభూమి సాక్షిగా శపథం చేశారు. మరో అతిథి చెట్టుక్రింది బాలరాజు ఇటీవల కశ్మీర్ లో జరిగిన పర్యాటక నరమేధాన్ని తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భన భేటీలో అయుసం భీమ సైనికులైన లొడ్డ శ్రీనివాస్, జట్రం బాలరాజ్, గండి వెంకటేష్, లొడ్డ వేణు, చిలుగారి సాయికుమార్, పోర్ల బాల%శీ%జీ, చెట్టుకింది నవీన్, లంబడి ఈశ్వర్, గుడిగండ్ల శ్రీతేజ, లొడ్డ వెంకటేష్, దేవరకద్ర సాయికుమార్, సహాయకులుగా మూలనివాసి మాలజీ ఉన్నారు.

# పహల్గాంలో ఉగ్రవాదులు మరణకాండ సృష్టించిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**● వాకర్స్ యూనియన్ అధ్యక్షులు ఐతర వేణి శ్రీనివాస్**



**రామడుగు, ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని వివేకానంద వాకర్స్ ఆధ్వర్యంలో పహాల్గామలో జరిగినటువంటి దారుణ ఘటన హిందువులను టార్గెట్ చేస్తూ ఉగ్రవాదులు మారన కాండను సృష్టించినారు చాలామంది అశు పూలు బాసినారు ఉగ్రవాదులను బహిరంగంగా ఉరి తీయాలి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి భద్రత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.చనిపోయిన వారి ఆత్మ శాంతి కలగాలని రెండు నిమిషంలో మౌనం పాటించారు. వాకర్స్ యూనియన్ అధ్యక్షులు ఐతరవేణి శ్రీనివాస్ మాట్లాడుతూ 140 కోట్ల మంది భారతీయులంతా ఏకమై తీవ్రవాదాన్ని అంతమొందించి దేశ సర్వ బౌమత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు ఐతర వేణి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు కడారి బీరయ్య రామకృష్ణ ప్రధాన కార్యదర్శి సముద్రాల నారాయణ అలావుద్దీన్ సహాయ కార్యదర్శి ముత్యాల శంకర్ సభ్యులు జవాజీ మల్లయ్య సముద్రాల రమేష్ సముద్రాల రవి రాగం మహేష్ జక్కుల శ్రీనివాస్ ఆశాలు మున్ను గాలిపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు తరలిరండి!

**● ఈ సభ తెలంగాణకు కొత్త దిశను చూపుతుంది!!**

**● ప్రజలకు పిలుపునిచ్చిన ఉద్యమ నాయకుడు నాగయ్యపల్లి**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఏప్రిల్ 26,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ రాజీవ్ గృహ కల్ప కాలనీ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యమ నాయకుడు బి ఆర్ ఎస్, నేత టి ఆర్ ఎస్ శ్రీనివాస్ నాగయ్య పల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రతి గడప నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివెళ్లి బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటలని కార్యకర్తలకు మరియూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సభ తెలంగాణకు కొత్త దిశను చూపుతుంది అని అన్నారు,గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా జీవనం సాగించేలా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు చేపట్టినట్టు గుర్తుచేశారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు మళ్లీ సారె కావాలి అంటున్నారు అని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమి లేదని చెప్పారు. మేడారం జాతరను తలపించేలా ఎల్కతుర్తి సభ ఉంటుందని అన్నారు. సభకు వచ్చే వాహనాల కోసం విశాలాంగా పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అలాగే ప్రజలు క్షేమంగా వెళ్ళి రావాలని అందుకు పార్టీ కార్యకర్తలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మిస్ వరల్డ్ అందాల పోటీలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ

[illegible]

**హైదరాబాద్ ఏప్రిల్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మే 10 నుంచి 31 వరకు హైదరాబాదులో జరుగనున్న 72 వ ప్రపంచ సుందరి పోటీలకు వ్యతిరేకంగా మహిళా సంఘాలు గళ మెత్తాయి. ఇందులో భాగంగా మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక సుందరయ్య పార్కు నుండి ఆర్.టి.సి. క్రాస్ రోడ్డు మీదుగా ఇందిరాపార్కు వరకు భారీ ర్యాలీ ని నిర్వహించింది. అందాల పోటీలకు వ్యతిరేకంగా పలువురు నినదించారు.మిస్ వరల్డ్ సంస్థతో కలిసి నిర్వహించ బోతున్న ఈ పోటీలు తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని ప్రభుత్వం చెపుతోంది. హైదరాబాదుకు ఉన్న చరిత్ర సంస్కృతి నేపథ్యం వల్లనే ఈ పోటీలకు వేదిక చేసినట్లు చెపుతోంది. ఈ విధంగా తెలంగాణ చారిత్రక కళా సంస్కృతులు ప్రపంచానికి చాటి చెప్పడానికి ఇది మంచి అవకాశమని నిర్వాహకులు ఊదర కొడుతున్నారు. దీనితో తెలంగాణలో పర్యాటక రంగం, చేనేత పరిశ్రమ, పెట్టుబడులు ఇలా అన్ని రంగాలలో రాష్ట్రం అభివృద్ధి చెంది, యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని టూరిజం శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ ప్రకటించారు.ఇప్పటికే 1996లో బెంగళూర్ లో, 2024లో ముంబైలో ప్రపంచ సుందరి పోటీలను నిర్వహించారు. సనాతన ధర్మ సంస్థాప కుడుగా చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహించడం అందులో భాగమా? స్త్రీల అంగాంగ ప్రదర్శన నే సనాతన ధర్మమా? ఇది భారతదేశ సంస్కృతికి నిదర్శన మా? భారతదేశంలో నిర్వహించడం ఇది మూడోసారి.రైతుల ఆత్మహత్యలు, స్త్రీల మానభంగాలు, నిరుద్యోగం లాంటి సమస్యలు ప్రభుత్వాల దృష్టికి రావడం లేదా? ఉద్యోగులకు, పెన్ష నర్ లకు సక్రమంగా జీతాలు చెల్లించలేని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామంటూ ఈ పోటీల కొరకు వందల కోట్లు ఖర్చు పెట్టి వాటిని నిర్వహించడం వెనక ఉన్న కుట్రను అర్థం చేసుకొని, రాజకీయ, బహుళజాతి వ్యాపార సంస్థల స్వప్రయోజ నాలను తిప్పి కొట్టాలంటూ పలువురు వక్తలు అన్నారు.తెలంగాణ మహిళ ఆత్మగౌరవ పోరాటానికి స్ఫూర్తి. అంగాంగ ప్రదర్శనకు కాదు. అందాల పోటీలు వుమన్ ఎంపవర్మెంటుకు సంకేతం కాదు. మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే ప్రపంచ సుందరి పోటీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. మహిళలను వినియోగదారి వస్తువుగా మారుస్తున్న సామ్రాజ్యవాద విషసంస్కృతిని వ్యతిరేకించాలని, హైదరాబాదులో జరుగబోయే 72వ ప్రపంచసుందరి పోటీలకు వ్యతిరేకంగా తెలంగాణ మహిళా, సాంస్కృతిక, కళా, ప్రజా సంఘాల ప్రతినిధులు ముక్త కంఠంతో పిలుపునిచ్చారు.ఈ ర్యాలీలో POW, AIDWA, NFIW, POW స్త్రీ విముక్తి , చైతన్య మహిళా సంఘం , విరసం, POW, AIMSS, ACF,KNS, PNM, PYL,PDSU,KNPS, PKM, AISF,BSP, SFI, DYFI,AIDYO, HWWF,BMS మొదలైన సంస్థలకు చెందిన వేలాది కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి టిఆర్ఎస్ ఏం చేసిందో రజోత్సవ వేడుకగా ప్రజలారా నిలదీయండి...

**● పులి ఆంజనేయులు గౌడ్,జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్**




**కరీంనగర్,ఏప్రిల్26(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమ పేరుతో ఆరోజు కోట్ల రూపాయలు దండుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సెంటిమెంట్ పేరుతో అధికారంలోకి వచ్చినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో తెలంగాణ సమాజంతో పాటు తెలంగాణ ప్రజలకు ఏం చేసిందో రేపు జరగబోయే రజతో వేడుకగా ప్రజలారా నిలదీయండి. అబద్ధపు హామీలతో కల్లిబొల్లి మాటలతో తుపాకి రాముని మాటలతో అధికారంలోకి వచ్చినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి కేవలం దాచుకో దోచుకో అనే సిద్ధాంతాన్ని అమలు చేసింది తప్ప ఎక్కడ కూడా ప్రజలకు చేసింది ఏమీ లేదని, దానికి తోడు కాలేశ్వరంలో లక్షల కోట్లు కూని చేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి కేవలం కుటుంబంలో వ్యక్తుల కోసం పనిచేసిన పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా? నిరుద్యోగుల పాలిట యమపాశంగా మారి, ఒక్క ఉద్యోగం నోటిఫికేషన్ ఇవన్నటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం, కనీసం రుణమాఫీ చేయనటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా గత బిఆర్ఎస్ పాలన సాగలేదా?అది చూసి చలించిన యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే అది చూసి ఓర్చుకోలేని కల్వకుంట్ల కుటుంబం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పథకాలను అభివృద్ధికి ఆటంకాలు సృష్టించడం కోసం బిజెపితో కూమాకై చేయరని ప్రయత్నాలు చేస్తున్న మాట నిజం కాదా? కనీసం ప్రతిపక్ష నాయకుని హోదాలో అసెంబ్లీలో అడుగుపెట్టినటువంటి కేసీఆర్ రేపు ఏ మొహం పెట్టుకుని రజితోచో వేడుకలు మాట్లాడతారు ప్రజలకు చెప్పాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకొని అసెంబ్లీకి పంపిస్తే కనీసం అసెంబ్లీ గేటు కూడా దాటనటువంటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రేపు ఏం మాట్లాడుతారు ప్రజలకు తెలియజేయాలి. కాబట్టి యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ కూడా టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలో ధైర్యంగా నిలదీయాల్సినటువంటి అవకాశం వచ్చింది దానికి తోడు బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో ఏం చేసిందో శ్వేత పత్రం విడుదల చేయాలి.

# ఇందిరమ్మ ఇండ్లలో ఆదివాసీలకు అన్యాయం

**● తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ**



**బయ్యారం,ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలంలో కచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లల్లో స్థానికులకు కాకుండా వలస వచ్చినవారికి ఇండ్లు ఇవ్వడం మూలాన 5వ షెడ్యూల్ లో నివసిస్తున్న ఆదివాసులకు అన్యాయం జరుగుతుందనీ ఐదో షెడ్యూల్ భూభాగంలో నివసించే ఆదివాసులకే ఇండ్లు ఇవ్వాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు అలెం కృష్ణ డిమాండ్ చేశారు. ఏలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లను బయ్యారం మండలం మొత్తంగా ఇవ్వాలని బయ్యారం మండల కమిటీ తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఏప అశోక్,హరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం, భూ పోర్టల్ అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

- భూభారతి చట్టంపై రైతులు, ప్రజలు అవగాహనను పెంపొందించుకోవాలి




**ఆత్మకూర్, ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆత్మకూరు మండల కేంద్రంలోని జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు శనివారం ప్రజాపాలన ప్రగతి బాట భూభారతి చట్టం, భూ పోర్టల్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టం-విది విధానాలను అధికారులు వివరించారు.రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్ధమయ్యేలా



అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.....గత కొన్నేళ్లుగా రైతులు ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని,ధరణి అనేది రైతుల పాలిట శాపంలా దాపురించిందన్నారు.ధరణి వచ్చిన తర్వాత ఏదైనా పొరపాటును సవరించడానికి కూడా ఏ స్థాయిలోనూ స్పష్టత లేకపోవడంతో పాటు అధికారాలు లేవన్నారు. రైతులకు సంపూర్ణమైన హక్కును కల్పించే విధంగా కొత్త చట్టం ద్వారా కృషి చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తుందని,రైతులు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకు చట్ట బద్ధమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. గతంలో భూమీ సమగ్ర సర్వేను తీసుకువచ్చి పూర్తి చేయలేకపోయారని దీంతో రైతుల సమస్యలు అలాగే ఉండిపోయాయని అన్నారు.ఏ చట్టం చేసిన ప్రజల అభివృద్ధి సంక్షేమం ఆధారంగా ఉండాలని, 30వ తేదీ నాటికి పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన నాలుగు మండలాల్లో పూర్తి చేసి,తర్వాత మే 1 నుండి 15వ తేదీ వరకు ప్రతి జిల్లాలో ఒక మండలానికి భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. జూన్ 2వ తేదీ నుండి గ్రామాలలో సమగ్ర సర్వే నిర్వహించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించనున్నట్లు. హనుమకొండ జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ కింద నడికూడ మండలాన్ని ఎంపిక చేస్తామన్నారు.ఆర్డీవో స్థాయిలోనే 90 శాతం వరకు భూ సమస్యల అసలు పరిష్కారం అవుతాయి అన్నారు.. గ్రామాలలో సర్వే పూర్తి అయిన తర్వాత సంబంధిత రైతుల వివరాలతో కూడిన(ఫ్లెక్సీల) రూపంలో ప్రదర్శించనున్నట్లు చెప్పారు.భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంపై రైతులు,ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు.

# కరీంనగర్:ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ఉగ్రదాడిలో మృతులకు నివాళి..



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పట్టణంలోనీ ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం ఇందిరా చౌక్ ముకరంపురలొ జమ్మూ కాశ్మీర్లో పహల్గం ఉగ్రదాడిని ఖండిస్తూ టెర్రరిస్ట్ లకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా ముస్లిం జేఏసీ సభ్యులు, మతపెద్దలు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ పాల్గొనడం జరిగింది. మొహమ్మద్ తాజోద్దీన్ మాట్లాడుతూ.. ఉగ్రవాదుల దాడిలో అమాయకులు బలయ్యారన్నారు. ఉగ్రవాదులను నరేంద్ర మోడీ నేతృత్వంలో అంతమొందించాలని దేశ ప్రజల ఆకాంక్ష అన్నారు.

# భూ భారతి చట్టంతో భూసమస్యలు పరిష్కారం: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**మహా ముత్తారం :ఏప్రిల్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం బోర్లగూడెంలో ప్రభుత్వం చేపట్టిన భూభారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం 2005 పై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ప్రభుత్వం ధరణి స్థానంలో నూతనంగా భూ భారతి పోర్టల్ ను తీసుకురావడం జరిగిందని భూ యజమానులు, రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఈ పోర్టల్ ఉపయోగపడుతుందన్నారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి అన్నారు. రికార్డులో తప్పుల సవరణకు అవకాశం ఉందన్నారు. హక్కుల రికార్డులో భూ యజమానుల పేరు తప్పు పడిన సర్వే నెంబర్లు తప్పిన భూమి తక్కువ ఎక్కువ మార్పుల సవరణకు అవకాశం ఉందన్నారు. భూ భారతితో పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ ఉంటుందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెండంచెల అప్పీల్ వ్యవస్థ, భూధార్ కార్డు జారీ చేయనుందని అధికారులు తెలియజేశారు. రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ ఓ ఆర్) భూమి హక్కుల రికార్డు అనగా భూమిపై ఎవరికి ఎలాంటి హక్కులు ఉన్నాయో తెలిపే గ్రామాల వారిగా ఆ గ్రామంలో ఉన్న భూమి యజమానులు వారు కలిగి ఉన్న భూమి వివరాలను తెలిపే రికార్డు ఇది, అందుకే దీన్ని భూ యజమానుల రికార్డ్ అంటారన్నారు. భూభారతి అవగాహన సదస్సుకు హాజరైన రైతులకు భూ యజమానులకు అధికారులు భూభారతి చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, మండల ఇన్చార్జి అధికారి వెంకటేశ్వర్లు, తాసిల్దార్ దండు శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టు తేనందుకా.. వరంగల్‌ను అభివృద్ధి చేయనందుకా..!?

- ఎందుకు టిఆర్ఎస్ రజితోత్సవ సభ!?
- పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్



**పరకాల, ఏప్రిల్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రత్యేక తెలంగాణ కోసం ప్రాణాలను సైతం త్యాగాలు చేసిన తెలంగాణ ప్రజలను విస్మరించి 10 సంవత్సరాలు పందికొక్కుల దోచుకతిన్న దొంగలు టిఆర్ఎస్ నేతలు అని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ మండిపడ్డారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వరంగల్ కు ఎయిర్ పోర్ట్ తేనందుక లేక వరంగల్ ను అభివృద్ధి చేయనందుక రజితోత్సవ అని మండిపడ్డారు.తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని దోచుకుని, ప్రభుత్వ భూములను సైతం బినామీ పేర్లతో సహా చేసి అప్పుల రాష్ట్రంగా మార్చిన టిఆర్ఎస్ నేతలు ఏ ముఖం పెట్టుకొని రజితోత్సవ సభకు అని వస్తున్నారని మాదాసి శ్రీధర్ ప్రశ్నించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని కాకతీయ యూనివర్సిటీని పట్టించుకున్న పాపాన పోలేదని నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పించలేదని ప్రభుత్వ కాలేజీలను కనీస వసతులు లేకుండా చేసిన దుర్మార్గులు టిఆర్ఎస్ నేతలని అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు కాలేజీల యజమాన్యాలతో కుమ్ముకై విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారని అన్నారు. అడ్డగోలుగా ప్రైవేట్ యూనివర్సిటీలను, మెడికల్ కాలేజీలను తన అనుచరులకు కట్టబెట్టి కోట్లాది రూపాయలు దోచుకున్న దౌర్భాగ్యులు టిఆర్ఎస్ నేతలని దుయ్యబెట్టారు. తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ నేతలను క్షేమించరని వారు చేసిన పాపాలకు పుట్టగతులు ఉండన్నారు. తెలంగాణలో వారు చేసింది దాడులు,దౌర్జన్యాలు, దోపిడీలు,భూకబ్జాలు తప్ప చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. సిగ్గు, శరం చంపుకొని టిఆర్ఎస్ నేతలు సభకు రావాలని ప్రజల దగ్గరికి వెళ్లి కాళ్ల వేల పడుతున్నారని పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఎవరు టిఆర్ఎస్ సభకు వెళ్లారని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తే సహించే లేదని మండిపడ్డారు. స్థానిక సంస్థలతో టిఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోతుందని ఆయన జోష్యం చెప్పారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తనుగుల సందీప్, మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన శ్యామ్, యూత్ నాయకులు మార్త కేదారే, రామకృష్ణ,వడ్డేపల్లి వేణు,రమేష్, శ్రీశైలం,రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్సీ కవితకు లేదు

- కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజిమ్..



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్సీ కవిత కు లేదు. కరీంనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ కేసులో అడ్డంగా దొరికి జైలు పాలై ఆ తర్వాత మితిస్థిమితం కోల్పోయి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నదని కరీంనగర్ జిల్లా యువజనకాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజిమ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నేతపై చేసిన కామెంట్ పై స్పందించిన మహమ్మద్ అజిమ్ ఎమ్మెల్సీ కవిత ఉద్దేశించి మాట్లాడుతూ.. నేను రాజకీయంలో బలంగా ఉన్నానని అపోహలో దురుద్దేశ్యముతో రాహుల్ గాంధీని కల్వకుంట్ల కవిత విమర్శించడం జరుగుతుందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి పోకుండా నియోజకవర్గం ప్రజలలో సమస్యలను వినిపించకుండా అక్కడ ఉన్న ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే ఆ ప్రజలను కూడా పట్టించుకోని నాయకుడు ఎవరైతే ఉన్నారంటే అది కేసిఆర్ కల్వకుంట్ల కవితలే అన్నారు. బంగారు తెలంగాణ చేస్తా అని అప్పుల తెలంగాణ చేసింది కేసీఆర్ అని విమర్శించారు. కల్వకుంట్ల కవిత లిక్కర్ కేసులో ఐదు నెలల జైలు జీవితం గడిపింది నిజము కాదా అని ప్రశ్నించారు. కల్వకుంట్ల కవిత జాగృతి పేరుతో వందల కోట్లు సంపాదించింది మీరు కదా అన్నారు. రాహుల్ గాంధీని విమర్శిస్తే ఊరుకునే పరిస్థితి లేదని ఖబడ్దార్ కల్వకుంట్ల కవిత అంటూ హెచ్చరించారు.

# ప్రపంచ పశువైద్య దినోత్సవ సందర్భంగా గోవులను రక్షించండి

- గోవులను బజార్లలో వదిలిపెట్టే యజమానులపై చర్యలు తీసుకోండి..
- ప్లాస్టిక్ వ్యర్థాలు తిని అనారోగ్యానికి గురవుతున్న ఆవులను మున్సిపల్ అధికారులు పరిరక్షించండి...



**కరీంనగర్ జిల్లా,ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** శనివారం రోజు ప్రపంచ పశు వైద్య దినోత్సవ సందర్భంగా పట్టణాలలో ఆవుల యజమానులు వాటిని వదిలిపెట్టి రాత్రికి ఇంటికి వచ్చిన తర్వాత పాలు పిండుకుని జీవనోపాధి చేస్తున్నారు, అవి పగలు పూట ప్లాస్టిక్ వ్యర్థాలు చిత్తు కాగితములు ఇతర వ్యర్థ పదార్థాలు తిని, త్రాగడానికి మంచినీరు లేక డ్రైనేజీ నీళ్లను త్రాగి అనారోగ్యముతో మరణించుచున్నాయి, వాటిని సంరక్షించాల్సిన మున్సిపల్ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు, గతంలో గ్రామపంచాయతీ వారు బందెల దొడ్డి ఏర్పాటు చేసి విధులలో తిరుగుతున్న పశువులను అక్కడికి తోలి యజమానులకు డబ్బులు వసూలు చేసేవారు, అలా చేయడం వలన పశువుల యజమానులు పశువులను బయటికి పంపకుండా జాగ్రత్తగా చూసుకునేవారు ప్రస్తుతం మున్సిపల్ కౌన్సిల్స్ ఏర్పడిన తర్వాత మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఎవరూ కూడా పశువులపై శ్రద్ధ చూపడం లేదు, అదేవిధంగా ప్రతి ఆవుకు బర్రెకు పాలు పిండడానికి ఇంజక్షన్ ద్వారా ప్రతిరోజు ఇంజక్షన్ ఇచ్చి పాలు పిండుతున్నారు, అలా పాలు పెట్టడం వలన పాలు తాగిన వినియోగదారులు అనారోగ్యానికి గురవుతున్నారు, కాబట్టి పశువుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోనీ వాటిని విధులలో వదిలేయకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు చెబుతున్నారు.

# మల్దకల్ గ్రామంలో ఉష్ణోగ్రతలు గణనీయం



**మల్దకల్ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** సమ్మర్ సీజన్ ప్రారంభమై మల్దకల్ గ్రామంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. వేసవి తీవ్రత రోజు రోజుకు మరింత అధికమవుతూ, గ్రామ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. గడచిన కొన్ని రోజులుగా తీవ్ర వేడి కారణంగా జనజీవనం స్తంభించిపోయినట్టు కనిపిస్తోంది. బయట కార్యకలాపాలను తగ్గించుకుంటున్నారు. అధికారులు ప్రజలకు తరచుగా జాగ్రత్తలు సూచిస్తూ, తగినంత నీరు తీసుకోవాలని, అవసరమైతేనే బయటకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీ.ఎం.ఆర్.ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ



**పెద్దపెల్లి:ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** జూలపల్లి మండల కేంద్రంలోని A1 గోల్డెన్ ఫంక్షన్ హాల్లో శనివారం రోజున మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 66 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు (?66,07,656/-) రూ.ల విలువ గల చెక్కులను అలాగే 84 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు ?20,10,000 /- లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు మండల తహసీల్దార్, మండల పార్టీ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిగ్రీలో ఫెయిలైన విద్యార్థులకు జేఎన్టీయూ హైదరాబాద్ నుండి శుభవార్త




**హైదరాబాద్,26(పిసిడబ్ల్యూ న్యూస్):** వివిధ కోర్సుల్లో బ్యాక్‌లాగ్‌లు ఉన్న విద్యార్థుల కోసం ఒక స్పెషల్ సప్లిమెంటరీ పరీక్షలను (వన్ టైమ్ ఛాన్స్) నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ ప్రకటించింది. ఈ పరీక్షలు 2025 మే మరియు జూన్ నెలల్లో జరగనున్నాయి. ఈ అవకాశం కోర్సు వ్యవధి పూర్తి చేసి, డిగ్రీ పొందడానికి అవసరమైన క్రెడిట్స్ సాధించలేని విద్యార్థుల కోసం ఉద్దేశించబడింది. JNTU announces One Time Chance (Special Supplementary) exams for failed students in all courses దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థులు జేఎన్టీయూ అధికారిక వెబ్‌సైట్ www.jntuh.ac.in ని సందర్శించి, అవసరమైన వివరాలను నమోదు చేయాలి. పరీక్ష ఫీజు ప్రతి సబ్జెక్ట్‌కు (థియరీ/ప్రాక్టికల్) రూ. 400/-గా నిర్ణయించబడింది, మరియు ఇంటర్నల్ మార్కుల మెరుగుదల కోసం CBT పరీక్షకు రూ. 350/- అదనంగా చెల్లించాలి.విద్యార్థులు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ బ్యాక్‌లాగ్‌లను క్లియర్ చేసి డిగ్రీ పూర్తి చేయాలని యూనివర్సిటీ సూచించింది. మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌లోని నోటిఫికేషన్‌ను చెక్ చేయండి.

# పహాల్గాం మృతులకు నివాళు లర్పించిన కార్మిక సంఘాల నేతలు

**8 ఇంక్లైన్ కాలనీ:ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):**కాశ్మీర్ లోని పహల్గం దగ్గర జరిగిన హింసాత్మక ఘటనలో అమరులైన వారికి సింగరేణి రామగుండం టూ ఏరియాలో ఉన్నటువంటి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి సభను నిర్వహించారు.ఈ సభకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. దేశ భద్రతకు మద్దతుగా నిలచి, కలసికట్టుగా అహింసా మార్గంలో ముందుకు సాగాలని కార్మిక నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి,సీహెచ్పీ ఫిట్ కార్యదర్శి సెగ్గెం శంకర్,సీఐటీయూ వెంకటయ్య,టీబీజీకేఎస్ సత్యం,ఐఎన్టీయూసీ నవీన్, మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తన దేశ పౌరులపై యుద్ధం చేయడం ప్రపంచంలో ఎక్కడా లేదు

**● దండకారణ్యంలో ఆదివాసులపై సైనికులు యుద్ధం చేయడం అప్రజాస్వామికం ● కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి ● రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శాంతి ప్రదర్శన ర్యాలీ**




**ఖమ్మం, ఏప్రిల్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** తన దేశ పౌరులపైన యుద్ధం చేయడం ప్రపంచంలో ఎక్కడా లేదని, దండకారణ్యంలో ఆదివాసులపై సైనికులు యుద్ధం చేయడం అప్రజాస్వామికమని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం శాంతి ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ... మధ్య భారతదేశంలోని దండకారణ్యంలో 'ఆపరేషన్ కగార్' ను వెంటనే ఆపివేయాలని, ఆదివాసులపై జరుగుతున్న మారణహోమాన్ని, దాడిని నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. గత నాలుగు రోజులుగా కర్రిగుట్టలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో కేంద్ర పారా మిలిటరీ బలగాలు వివిధ రాష్ట్రాల బలగాల ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న ఆపరేషన్ను వెంటనే వెనక్కి పంపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం మన్నారు. తన దేశ పౌరులపైన యుద్ధం చేయడం ప్రపంచంలో ఎక్కడా లేదని దేశ సరిహద్దుల్లో ఉండాల్సినటువంటి సైనికులు దండకారణ్యంలో ఆదివాసులపై యుద్ధం చేయడం అప్రజాస్వామీకం అన్నారు. మరొక ప్రక్క ప్రభుత్వంతో శాంతి చర్చలు జరపడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే మావోయిస్టులు ప్రకటించారు కానీ ప్రభుత్వ వైపు నుంచి సానుకూలమైన స్పందన రాకపోవడం వెనుక కార్పొరేట్ శక్తులు, బహుళ జాతి కంపెనీలు ఉన్నాయన్నారు. ఈ దేశ సంపదను కాపాడుకోవడం కోసం ఆదివాసులకు మద్దతుగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలు జరపాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త రవి మారుత్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి విక్రమ్, ఎర్ర శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు సింగు నరసింహారావు, పోటు కళావతి, శివరామకృష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, సర్దార్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కార్యదర్శి స్వర్ణ సుబ్బారావు, బీఎస్పీ జిల్లా కార్యదర్శి నాగరాజు, తెలంగాణ పీపుల్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్ర రవి, జిల్లా నాయకులు కె.వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర నాయకులు బాబురావు, తాళ్లూరు వేణు, రాష్ట్ర నాయకులు విజయ్, సామాజిక ఉద్యమకారులు అరవపల్లి విద్యాసాగర్, గుంతేటి వీరభద్రం, పేల్లూరి విజయ్ కుమార్, బీసీ సంఘం నాయకులు పెరుగు వెంకటరమణ, విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు అజిత్ పాషా, నరేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్, దాసరి శ్రీను, దశరథ చావ రమేష్, రవి, సుభాను, కళ్యాణం వెంకటేశ్వరరావు, పరకాల లక్ష్మి, గాంధీ, మోహన్ రావు, ముస్లిం జేఏసీ నాయకులు అబ్దుల్ రెహమాన్,పాషా తదితరులు పాల్గొన్నారు.

---

# జమ్మూ కాశ్మీర్లో ఉగ్ర మూకల దాడిని నిరసిస్తూ చేపట్టిన సుల్తానాబాద్ బంద్ సంపూర్ణం...

**● మతం పేరుతో మారణ హోమం సృష్టించాలనుకోవడం మూర?త్వం.. ● ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్...**








**సుల్తానాబాద్,ఏప్రిల్26(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో ఉగ్రమూకల దాడిని నిరసిస్తూ హిందూ ఐక్యవేదిక పిలుపుమేరకు చేపట్టిన సుల్తానాబాద్ బంద్ సంపూర్ణంగా జరిగింది. వ్యాపారస్తులు , అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా సుల్తానాబాద్ బంద్ కు సహకరించి విజయవంతం చేశారు.బంద్ ప్రోగ్రాంలో పాల్గొన్న ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అన్నదమ్ముళ్ల కలిసిమెలిసి బతుకుతున్న భారతదేశంలో మతం పేరుతో ఉగ్ర మూకలు మారణ హోమం సృష్టించాలనుకోవడం మూర?త్వం అన్నారు. పర్యాటకులను, సామాన్య ప్రజలను చుట్టూ ముట్టి ఆటవికంగా హత్య చేసి గెలిచామ నుకోవడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఉగ్ర మూకల దాడిలో ఆగిన ఊపిరి ప్రతి భారతీయుల్లోనూ ఉద్రేకాన్ని రగిలించిందన్నారు. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్లో మతం ముసుగులో దాడి చేసిన మతోన్మాద ఉగ్రవాదుల చర్యలను, దాడిని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయని చెప్పారు . ఉగ్ర మూకల దాడి ఇదొక క్రూరమైన , హేయమైన , అమానవీయమైన చర్య అని పేర్కొన్నారు. మతం పేరుతో దాడులకు తెగ బడిన ఉగ్రమూకల చెడ్డ ఉద్దేశాలు ఎప్పటికీ విజయవంతం కాలేవన్నారు. ఉగ్రమూకల రియాక్షన్ కు భారత ప్రభుత్వం సరైన సమాధానం చెప్పే పనిలో ఉందనీ, ఉగ్రవాదులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఉగ్రవాదులు ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయలేరని , భారతదేశం ఎవరికి తలవంచదని, ధైర్యంగా నిలుస్తుందన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఉగ్రదాడులను ఖండించాలని, దేశం కోసం ఏకతాటిపై ఉండాలని, జరగబోయే ఎలాంటి పరిణామాల కైనా, కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.

---

# నూతన చట్టం ద్వారా పకడ్బందీగా రెవెన్యూ రికార్డులు

**- భూ భారతి చట్టం ద్వారా ఉచిత న్యాయ సేవలు**

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**- ప్రతి భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక నూతన భూభారతి చట్టం**

**- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**







**బయ్యారం,గార్లఏప్రిల్26(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకం భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం – 25, అవగాహన సదస్సు శనివారం బయ్యారం మండల కేంద్రంలో శ్రీ కోదండ రామచంద్ర స్వామి కళ్యాణ మండపం, గార్ల ఏవిఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి,తదితరులు హాజరై రైతులకు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం– 2025 పై అవహన కల్పించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత విప్లవాత్మకమైన పారదర్శకంగా వేగంగా ప్రతి భూ సమస్యకు పరిష్కారం కోసం నూతన భూభారతి చట్టం ప్రవేశపెట్టిందని,రైతులకు నిరుపేదలకు ఎలాంటి భూ సమస్యల రాకుండా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఉచిత న్యాయ సేవలు, సమస్య ఉన్నచోటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యను ఎమ్మార్వో స్థాయి నుండి రెవిన్యూ డివిజన్ అధికారి కలెక్టర్ తదితర స్థాయిలలో వారికి కేటాయించిన సమయాలలో భూ సమస్యను పరిష్కరించడం ఈ చట్టం ప్రత్యేకత అన్నారు.గత చట్టంలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి సహాయం చేసే అధికారాలు లేక అనేక మంది సివిల్ కోర్టును ఆశ్రయించ లేకపోయారు, ఇప్పుడు ఆ సమస్య లేదన్నారు.దరఖాస్తులను పరిశీలించి ఇరు వర్గాల వారికి నేరుగా నోటీసులు జారీ చేసి బహిరంగ విచారణ చేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుంది అన్నారు,అప్పీల్ చేసే ఆప్షన్ ఈ నూతన చట్టంలో ఉందని అన్నారు. తద్వారా అన్యాయం జరిగిన రైతుకు న్యాయం జరిగేందుకు కృషి చేయొచ్చు అన్నారు.రానున్న రోజుల్లో గ్రామ పాలన అధికారి, సర్వేయర్ల నియమించి క్షేత్రస్థాయిలో రెవెన్యూ రికార్డుల నిర్వహణ భద్రంగా ఉండటం జరుగుతుందని పారదర్శకంగా వేగంగా సేవల అందుతాయన్నారు.ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరి అభ్యున్నతి కోసం కృషి చేస్తూ దేశానికె ఆదర్శంగా నిలిచింది అన్నారు,గత ధరణి కాలంలో పేద రైతులు నిజమైన లబ్ధిదారులు అనేక ఇబ్బందులకు పడ్డారన్నారు, ప్రస్తుతం భూభారతి నూతన చట్టం ద్వారా రైతుకు నిజమైన లబ్ధిదారులకు వెంటనే క్షేత్రస్థాయిలో వారికి కేటాయించిన సమయాలలో సమస్య పరిష్కరించి భూమిని అప్పగించడం జరుగుతుందన్నారు.గతంలో సాదా బైనామా అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ రూల్స్ భూభారతి చట్టం ప్రకారం రికార్డుల నిర్వహణ చేయడం జరుగుతుంది అన్నారు, దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టి పేదవాడి కి కడుపునిండా అన్నం తినే విధంగా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు,మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ పంపిణీ, స్వయం సహాయక ఆర్థిక అభివృద్ధి, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగులైన యువతి యువకులకు ఉపాధి కల్పన భరోసా కల్పించడం జరుగుతుంది అన్నారు, రైతు రుణమాఫీ, రైతు భరోసా బోనస్, రైతు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికా ప్రకారం ముందుకు సాగుతుందన్నారు, (6) గ్యారంటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె .వీరబ్రహ్మాచారి... మాట్లాడుతూ గత ధరణి పోర్టల్ సమయంలో రెవెన్యూ అధికారులకు చిన్న సమస్యల పరిష్కారం అధికారం కూడా లేకుండా ఉండేదని పేద రైతులు సివిల్ కోర్టుకు పోలేక ఉండిపోయారని ,ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా వారసత్వ భూముల పంపిణీ, గెట్ టు పంచాయితీలు, తదితర భూ సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పరిష్కరించడం కోసం ఈ పోర్టల్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఏజెన్సీ చట్టాలకు లోబడి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు, ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, ఏడీఏ ఏ.శ్రీనివాస్ రావు, డిపిఓ హరిప్రసాద్, స్థానిక తహసిల్దార్లు బి.విజయ, శారద, ఎంపిడిఓలు విజయలక్ష్మి, మంగమ్మ, పిఏసీఎస్ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి, దుర్గప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.



---

## మేఘన్న అభయస్తం భరోసా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి, 26(పిసిడబ్ల్యూ న్యూస్):**వనపర్తి జిల్లా కేంద్రంలో 16 వ వార్డుకు చెందిన మలాన్ బి వారి కుటుంబానికి 5000 రూ.లు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి స్థానిక నాయకులు ఆవుల రాజు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది కాజమైనదిన్ మసూర్ అలీ జగదీష్ తరుణ్ జాకీర్ అందరు కలిసి మరణించిన మలాన్ బి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు

## మర్డర్ కేసు లో వీడిన మిస్టరీ, నలుగురు నిందితులు అరెస్ట్

**- అక్రమ సంబంధమే హత్యకి కారణమని తేల్చిన పోలీసులు**




**జోగులాంబ ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** 19-04-2025 రోజు మధ్యాహ్నం గట్టు మండలం బసాపురం శివారులో ఇంకుడు గుంతల కొరకు పనులు చేసే దగ్గర మట్టి కుప్ప నుండి దుర్వాసన వచ్చి పరిశీలించగా గుర్తు తెలియని శవం అనుమానస్పద స్థితిలో కనిపించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు.కేటీదొడ్డి మండలం బసాపురం శివారులో మృతి చెందిన వ్యక్తి మద్దెల బండ కుర్వ నర్సింహులు (28) భార్య పద్మమ్మ వరుసకు మామ అయినా అంజలప్పుతో వివాహేతార సంబధం పెట్టుకొని మరో ఇద్దరు సహాయంతో గొంతుకోసి హత్యకు పాల్పడినట్లు నిర్ధారించిన పోలీసులు వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు

## మేఘన్న అభయస్తం భరోసా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి :ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** వనపర్తి పట్టణ కేంద్రంలో7వ వార్డుకు చెందిన వెంకటమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి స్థానిక మాజీ కౌన్సి లర్ నక్క రాములు వనపర్తి తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది కొమ్ము రాములు వార్డు ప్రజలు అందరు కలిసి మరణించిన వెంకటమ్మ గారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## ఇంటి పన్నుపై ఐదు శాతం రాయితిని సద్వినియోగం చేసుకోగలరు




**కోరుట్ల, 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఆర్థిక సంవత్సరం 202 5-2026 ఇంటి పన్ను ఈనెల 30 తేది లోగా చెల్లించిన వారికి ఇంటి పన్ను పై ఐదు శాతం రాయితి కలదు.ఇట్టి అవ కాశంకు చివర మూడు రోజులు ఉన్నం దున వెంటనే చెల్లించి ఐదు శాతం రా యితిని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని అన్నారు.మెట్ ప ల్లి పట్టణ మునిసిపల్ ప్రజలు ఈ 5 శాతం రాయి తీ ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొం దాలని పట్టణ ప్రజలకు తెలియజేశారు.

# రజతోత్సవ సభకు బస్సులు సిద్ధం

**- సభకు వచ్చే బస్సులకు పోస్టర్లను అతికించి ప్రారంభించిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**




**జోగులాంబ,26(పిసిడబ్ల్యూ న్యూస్):** రేపు వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు వచ్చే బస్సులకు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పోస్టర్ లను నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు బస్సులకు అతికించి,ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు మీ మీ గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరించి, బయలుదేరాలని సూచించారు. అలాగే, ఉదయం 07:00 గంటలకు ధరూర్ రోడ్డు నోబెల్ స్కూల్ దగ్గర టిఫిన్ చేసి,వరంగల్ కు బయలుదేరాలని సూచించారు.

# భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు

**- గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు నివాళులు అర్పించారు**



**గద్వాల ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):**గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామానికి చెందిన గౌడ్ల కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందాడు... వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు..వీరి వెంట,డి.శేఖర్ నాయుడు,తిరుమలేష్, గంజిపేట రాజు, శ్రీరాములు,నాగరాజు, మునెప్ప,రమేష్, గంగాధర్,నరసింహులు,మరియు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలోనే తొలి ప్రాజెక్టుగా జూరాల ప్రాజెక్టు...

**- జిల్లాల విభజన జరిగిన తర్వాత ఈ ప్రాజెక్టు జోగులాంబ గద్వాల జిల్లాలో ఉంది**



**జోగులాంబ ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రియదర్శిని జూరాల.. బహుళార్థక సాధక ప్రాజెక్టు ఉమ్మడి పాలమూరులో కృష్ణ బేసిన్ పరిధిలో రాష్ట్రంలోని తొలి ప్రాజెక్టుగా జూరాల ప్రాజెక్టు నిర్మించారు. 1981లో రూ. 550 కోట్లతో నిర్మించారు. జలాశయం నీటి నిలువ సామర్థ్యం 9.651 టిఎంసిలు దీని కింద 1.20 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది కుడికాలువ పరిధి లోని గద్వాల అలంపూర్ నియోజకవర్గాలలో 37 ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. ఆత్మకూరు వనపర్తి కొల్లాపూర్‌లో 635 ఎకరాలకు ఆయకట్టుకు సాగునీరు అందిస్తోంది.

# తహసిల్దార్‌ను కలిసిన యాదవ సంఘం నాయకులు

**మంథని:ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మంథని మండలానికి ఇటీవల బదిలీపై తహసీల్దార్ గా విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన గిరివేన కుమారస్వామిని,యాదవ సంఘం నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం తహసీల్దార్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో యాదవ సంఘం నాయకులు పెరవేన లింగయ్య యాదవ్,దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, బోగొండ రవి యాదవ్,కనవేన రమేష్ యాదవ్, అప్పల కుమార్ యాదవ్, కనవే న ఓదెలు యాదవ్,మొగిలి శ్రీనివాస్ యాదవ్ తో పాటు మంథని శ్రీనివాస్, కన్నూరి బాపు పాల్గొన్నారు..



# ఉమ్మడి జిల్లా కేంద్రంలో SCRPS విస్తృత స్థాయి సమావేశం











**● SCRPS సంఘం తీసుకునే నిర్ణయాలకు జిల్లా సంఘాలు కట్టుబడి పని చేయాలి**

**హనుమకొండ, ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశము హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ ప్రాంతంలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో జాతీయ ఉపాధ్యక్షులు, వరంగల్ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త చిన్న పెల్లి కొమురయ్య అధ్యక్షతన జరిగింది. ప్రధమంగా కాశ్మీర్ ప్రాంతంలోని పహల్గా టూరిస్టులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన కాల్పులకు నిరసనగా మృతుల ఆత్మశాంతి కోసం రెండు నిమిషములు మౌనం పాటించారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ చిత్రపటాలకు రాష్ట్ర అధ్యక్షులు దొమ్మాటి సుదర్శన్ బాబు, జాతీయ సలహాదారు గుండాల నరసయ్య పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ స్వాగతం పలకగా సభాధ్యక్షులు చిన్న పెల్లి కొమురయ్య ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘ కార్యక్రమాలను నివేదికను రాష్ట్ర అధ్యక్షుడికి సమర్పించారు. ముఖ్య అతిథి దొమ్మాటి సుదర్శన బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి 59 కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించినందుకు షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా అంబేద్కర్ చేయూత పేరుమీద దళిత నిరుద్యోగులకు రూ. 12 లక్షల రూపాయలను ఇస్తామని చెప్పిన దానిని త్వరగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా గతంలో ఇందిరమ్మ పేద ప్రజలకు పంచి ఇచ్చిన భూములకు హక్కులు కల్పిస్తూ, పట్టాలు ఇచ్చి రైతుబంధు రైతు బీమా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంఘం భవిష్యత్తులో తీసుకునే నిర్ణయాలకు జిల్లా సంఘాలు కట్టుబడి పని చేయాలని సంఘాలకు పిలుపునిచ్చినారు. జాతీయ ముఖ్య సలహాదారులు గుండాల నరసయ్య మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆలోచన విధానం జీవన్ రామ్ ఆశయాల కోసం రాష్ట్ర జిల్లా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఈ దేశంలోని దళిత బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు రాజ్యాంగంలో హక్కులు కల్పిస్తే ఆ హక్కులను పార్లమెంటులో అమలు అయ్యే విధంగా పోరాడిన మహాను భావుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడినారు.. జాతీయ సలహాదారు ఉమ్మడి వరంగల్ జిల్లా సమన్వయకర్త సభాధ్యక్షులు చిన్న పెల్లి కొమురయ్య కొంద తీర్మానాలను ప్రవేశపెట్టినారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తామని కొన్ని శక్తులు ప్రయత్నాలు చేస్తున్నాయి అది విరమించుకోవాలని లేని పక్షంలో దళిత సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమం లేవదీస్తామని తీర్మానించినారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేనేత గీత కార్మికులకు 50 సంవత్సరాలకే ఆసరా పెన్షన్ ఇస్తున్నట్లుగా అసంఘటిత కార్మికులకు దళితులకు 50 సంవత్సరాలు నిండిన వారికి ఆసరా పెన్షన్ ఇవ్వాలని తీర్మానించినారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ఎస్సీ సబ్ ప్లాన్ తీసుకొచ్చి ఎస్సీ అభివృద్ధి కి దోహదం చేసిందని అదేవిధంగా ఈ ప్రభుత్వము ఎస్సీ సబ్ ప్లాన్ ను అమలు చేయాలని తీర్మానించినారు ఎస్సీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి ఎస్సీల అభివృద్ధికి పాటుపడాలని తీర్మానించినారు. ఇంకా ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి, రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుర్రపు యాదగిరి, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూరారపు నిరంజన్, అయిత మల్లేష్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సోమారపు వీరస్వామి, ములుగు జిల్లా అధ్యక్షులు ఎనగందుల కుమార్, జనగామ జిల్లా అధ్యక్షులు భకి కొమురయ్య, కిన్నెర రంజిత్, డక్క ప్రభాకర్, గాన కోకిల దళిత కళాకారుడు లింగాల ఇమ్మానియేల్ దక్క యాకయ్య, తదితరులు ప్రసంగించారు. అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేత ప్రతిష్టాత్మకమైన 'దళిత రత్న అవార్డులు" తీసుకున్న దళిత జాతి బిడ్డలకు సన్మానం చేశారు. సన్మాన గ్రహీతలు ఎస్ సి ఆర్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి "దళిత రత్న"ఎర్ర చంద్రమౌళి రాయపర్తి మండల ఎస్సీ ఆర్ పి ఎస్ అధ్యక్షులు "దళిత రత్న"పోలేపాక బిక్షపతి ..దళిత ముద్దుబిడ్డ పత్రికా విలేఖరి "దళిత రత్న"కట్టుకూరి కిషోర్, ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇంచార్జ్"దళిత రత్న" రేణిగుంట్ల ఉమా మహేష్ తదితరులకు షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు దొమ్మాటి సుదర్శన బాబు,జాతీయ సలహాదారులు గుండాల నరసయ్య ,జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు శంకర్ ,ఉమ్మడి వరంగల్ జిల్లా సమన్వయకర్త జాతీయ ఉపాధ్యక్షులు చిన్న పెల్లి కొమురయ్య, జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి ,తదితరులు అవార్డు గ్రహీతలను సన్మానించారు.

# పహెల్గామ్ ఉగ్రదాడిని ముక్త కంఠంతో ఖండించిన ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ..

**● ఉగ్ర దాడులను నియంత్రించలేకపోతున్న కేంద్ర ప్రభుత్వం గద్దె దిగాలి...**

**● ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ డిమాండ్..!**







**కరీంనగర్ జిల్లా, ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహేల్గంలో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ కరీంనగర్ జిల్లా ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన కొవ్వొత్తులతో మృతులకు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పాల్గొని నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగ్ర దాడులను నియంత్రించలేకపోతున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి బాధ్యత వహిస్తూ దేశ ప్రధానమంత్రి, కేంద్ర హెూం శాఖ మంత్రి, కేంద్ర రక్షణ శాఖ మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పహెల్గామ్ ఉగ్రదాడి దేశంలో ఎక్కడా.. ఎలాంటి సంఘటన జరిగినా, ఎలాంటి ఎన్నికలు వచ్చినా కేవలం కాశ్మీరే ఎందుకు టార్గెట్ అవుతుందని, ఉగ్ర భూతానికి కాశ్మీర్ ప్రజలతో పాటూ, దేశ సైనికులు ఎందుకు టార్గెట్ అవుతున్నారని, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలాంటి దాడులు ఇంకా జరగకముందే కేంద్ర ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్లో పటిష్టమైన మిలటరీ వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటికీ, ఉగ్ర దాడులను ఎందుకు పసిగట్టలేకపోతున్నారని, నిఘా వ్యవస్థ ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఇది కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్ధం పడుతుందని విమర్శించారు. పహిల్గాం ఉగ్రదాడికి బలయినటువంటి వారందరి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ప్రకటించారు. గాయపడిన క్షతగాత్రులు అందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరచి పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిఘా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. మతపరమైన విభజన రాజకీయాలకు బిజెపి నాయకులు ఇకనైనా చెల్లి పలకాలని దేశ వ్యాప్తంగా ఉగ్రదాడిని ఖండిస్తూ యావత్తు ముస్లింలు రోడ్డెక్కి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతూ పిడికిలి బిగించి బలమెత్తుతున్నారని చెప్పారు ఇక పాకిస్తాన్ ముర్దాబాద్.. హిందుస్థాన్ జిందాబాద్.. హిందూ.. ముస్లిం భాయి.. భాయి, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటూ యావత్తు ముస్లింలు తెలంగాణ చౌక్ వేదికగా గర్జిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫసియుద్దీన్, ముఫ్తి యునుస్ ఖస్మి, హాఫీజ్ రిజ్వాన్, జమాతే ఇస్లామి హింద్ నాయకులు మహమ్మద్ ఖైరుద్దీన్, సోహెబ్ అహ్మద్ ఖాన్, మౌలానా అలీముద్దీన్ నిజామి, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, మునీబుద్ధిన్, హాఫీజుల్లా, ఖాదీమానే మిల్లత్ కార్యదర్శి సమద్ నవాబ్, అసిమ్, అదిల్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్టం వల్ల పేద ముస్లింలకు లాభం కలుగుతుంది

**● వక్ఫ్ సవరణ చట్టంతో లబ్ధిదారులకు న్యాయం చేకూరుతుంది**



**జోగులాంబ ఏప్రిల్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** గద్వాల పట్టణంలోని డికె.బంగ్లా లో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు,డికె. అరుణమ్మ హాజరై మాట్లాడుతూ. ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వంలో పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లు ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయిందని అన్నారు.ఈ బిల్లుతో ఇప్పుడు సామజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి ప్రవేశస్తున్నామని,ప్రతీ పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ముస్లిం నిరుపేదలకు న్యాయం చేసేందుకు ఏర్పడిన ధార్మిక సంస్థనే వక్ఫ్ చట్టం వక్ఫ్ చట్టం ఏర్పాటు లక్ష్యం వందల ఏళ్ళు గడిచినా నెరవేరలేదు,ఈ వక్ఫ్ బిల్లు క్రమబద్ధీకరించడంతో భవిష్యత్ లో ముస్లిం సమాజానికి యోగకరమైన ఆర్థిక సమాజానికి ప్రగతికి ఉపయోపడుతాయని దీని వలన ముస్లిం సమాజానికి ఆర్థికంగా లబ్ధిచేకూరుతుంది.కానీ ఈ ఆస్తుల వల్ల ఏఒక్క పేద ముస్లింలకు న్యాయం జరగలేదు.కొందరు ముస్లిం పెద్దల కబంద హస్తాల్లో బంధీ అయిపొయింది.నిరుపేద ముస్లింలకు న్యాయం చేస్తాం అంటుంటే కాంగ్రెస్ తో కలిపి ధర్నాలు చేస్తున్నారు.వక్ఫ్ పేరుతో అవినీతి జరుగుతోంది, అమాయకులు నష్ట పోతున్నారన్న విషయాలన్నీ కేంద్రం దృష్టికి రావడం వల్లే సవరణలు.2018 రిపోర్ట్ ప్రకారం ఈ దేశంలో 80 లక్షల ఎకరాలు భూములు వక్ఫ్ ఆస్తులున్నట్లు తేలింది.కశ్మీర్ పెహల్గామ్ ఘటనను భారతీయులుగా మనందరం ముక్త కంఠంతో ఖండించాలి.ఐఖ్యంగా ఉండాలి,ఉగ్రవాదాన్ని రూపు మాపాలి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అఫ్సర్ పాషా,జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండల వెంకట రాములు,అక్కల రమాదేవి , బలిగేరా శివారెడ్డి, విద్యా సాగర్ రెడ్డి,జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, నాగేశ్వర్ రెడ్డి, మైనార్టీ మోర్చా నాయకులు మోహిద్ ఖాన్, తదితరులు ఉన్నారు.

# త్వరలోనే రాజాసాబ్ టీజర్ విడుదల

**• సన్నాహాల్లో మూవీ బృందం**




ప్రభాస్ నటిస్తున్న తాజా సినిమా రాజాసాబ్. షూటింగ్ స్టార్ట్ చేసి చాలాకాలం అవుతున్నా ఈ సినిమా ఇంకా అలానే సాగుతూ.. ఉంది. అదిరిపోయే పాటలు, ఫైట్స్, కామెడీ, డ్యాన్స్‌తో పాటు ముగ్గురు హీరోయిన్లతో రొమాన్స్ చేస్తున్నాడు డార్లింగ్. పైగా ఫస్ట్ హార్రర్ రొమాంటిక్ కామెడీ మూవీ రాజాసాబ్. ఇన్ని విశేషాలు ఉన్న ఈ సినిమా ఎందుకనో స్టార్ట్ అయిన దగ్గరునుండి రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే రివీల్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికి ఈ సినిమా షూటింగ్ పెండింగ్ దశలోనే ఉంది. కానీ దర్శకుడు మారుతి మాత్రం సమ్మర్‌లో అదిరిపోయే ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. రీసెంట్‌గా మే నెల మిడ్‌లో అప్డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు మారుతి. హై అలర్ట్ మే నెలలో హీట్ వేవ్స్ మరింత పెరగనున్నాయి అని ఒక టీ-÷-వట్ చేశారు. దీంతో ఎలాంటి అప్డేట్ ఇవ్వబోతున్నాడా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు రెబల్ ఫ్యాన్స్. అయితే రాజాసాబ్ టీ-జర్ రిలీజ్‌కు మారుతీ ఎ÷-లాన్ చేస్తున్నట్టు-గా సమాచారం. ప్రస్తుతం సాలిడ్ టీజర్ కట్ చేసే పనిలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ టీజర్‌కు సంబంధించిన గ్రాఫిక్స్ పనులు కూడా పూర్తయ్యాయని తెలుస్తోంది. ప్రస్తుతం విదేశాలలో ఉన్న ప్రభాస్ తిరిగి రాగానే తనతో డబ్బింగ్ పూర్తి చేసి టీజర్ విడుదల తేదీని రివీల్ చేస్తారని సమాచారం. అందాల భామలు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది.

# అలా చీప్ కామెంట్స్ ఎలా చేస్తారు

## సోషల్ మీడియా తీరుపై శేఖర్ మాస్టర్ ఆగ్రహం

ఓ మహిళా డ్యాన్సర్ విషయంలో సోషల్‌మీడియాలో వచ్చే కామెంట్స్ తనని ఎంతో బాధించాయని ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకుండా ఇలాంటి కామెంట్స్ ఎలా చేస్తుంటారని ప్రశ్నించారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన పలు కాంట్రవర్సీల గురించి మాట్లాడారు. ఇలాంటివన్నీ చీప్‌గా అనిపిస్తున్నాయన్నారు. పలు టీవీ కార్యక్రమాలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించడం సరదాగా అనిపిస్తుందని.. ఎలాంటి టెన్షన్స్ ఉండవని ఆయన వెల్లడించారు. కొరియోగ్రాఫర్‌గా వర్క్ విషయంలో కాస్త ఒత్తిడి ఉంటుంది. కానీ, టీవీ కార్యక్రమాలకు వచ్చేసరికి అలా ఏమీ ఉండదు. జడ్జ్‌గా వ్యవహరించడం రిలాక్స్‌గా అనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇటీవల ఓ డ్యాన్స్ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా డ్యాన్సర్ విషయంలో చాలా విమర్శలు ఎదురయ్యాయి. నిజం చెప్పాలంటే, ఆ సీజన్‌లో పాల్గొన్న మిగిలినవారితో పోలిస్తే ఆమె బాగా డ్యాన్స్ చేస్తుందనిపించింది. అందుకే ఆమెను మెచ్చుకున్నా. దానిని కొంతమంది తప్పుగా అర్థం చేసుకున్నారు. టాలెంట్ ఉన్న వాళ్లను



ప్రోత్సహించకూడదా? నా వల్లే ఆమె విజేత అయిందన్నారు. మా గురించి ఇష్టం వచ్చిన కామెంట్స్ చేశారు. సోషల్‌మీడియాలో నా పోస్టులకు ఆమె గురించి కామెంట్స్ పెట్టేవారు. ఆ సమయంలో నేను ఎంతో బాధపడ్డా. ఆ షో తర్వాత ఆమె ఎవరో కూడా నాకు తెలియదని ఆయన వెల్లడించారు. ఇండస్ట్రీలో ఒక ప్రముఖ కొరియోగ్రాఫర్‌తో తనకు పడదని వచ్చిన వార్తలపై మాట్లాడుతూ.. అందులో నిజం లేదన్నారు. అందరితోనూ తనకు సత్సంబంధాలు ఉన్నాయని చెప్పారు. మేమంతా మంచిగానే ఉంటాం. కలిసినప్పుడు మాట్లాడుకుంటాం. మేము సరదాగా మాట్లాడు కుంటున్న ఫొటోలు కూడా చాలా సందర్భాల్లో బయటకు వచ్చాయి. కాకపోతే, బయటవాళ్లు మాత్రం మా మధ్య ఏవో గొడవలు ఉన్నట్లు-మాట్లాడు కుంటున్నారంతే‘ అని శేఖర్ మాస్టర్ స్పష్టతనిచ్చారు.




# బన్నీకి రౌడీబ్రాండ్ గిఫ్ట్‌లు

**- థాంక్యూ మైడియర్ అంటూ అల్లు అర్జున్ రిప్లై**

అల్లు అర్జున్, విజయ్ దేవరకొండల మధ్య మంచి బాండింగ్ ఉన్న సంగతి తెలిసిందే! ఫ్యాన్స్‌లో ఇద్దరికీ మంచి క్రేజ్ కూడా ఉంది. సమయం కుదిరిన ప్రతిసారీ ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకుంటూ ఉంటారు. తాజాగా అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ ఓ గిఫ్ట్ అందించారు. జయ్ దేవరకొండ రౌడీ బ్రాండ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్ డ్రెస్‌లను, పిల్లల కోసం కొన్ని బర్గర్‌లను పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను పంచుకున్న బన్నీ ‘మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్‘ అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. ఇంతకుముందు కూడా అల్‌ల్లు అర్జున్‌కు విజయ్ గిఫ్ట్‌లు పంపిన విషయం తెలిసిందే. 'పుష్ప 2' రిలీజ్ సందర్భంగా 'పుష్ప' పేరుతో ఉన్న టీ-షర్ట్‌లను పంపారు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. 'నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు కృతజ్ఞతలు‘ అని బన్నీ పేర్కొన్నారు. ‘లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయని విజయ్ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ సినిమా చేస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీని తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా ఉంది. విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు.



# శర్వానంద్‌తో మరోమారు అనుపమ జోడీ

**• సంపత్ నంది సినిమా కోసం కథ సిద్ధం**

టాలీవుడ్ నటుడు శర్వానంద్ తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. సంపత్ నంది ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే మూవీ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు శర్వానంద్. మే మొదటివారం నుంచి షూటింగ్ శరవేగంగా ప్రారంభం కాబోతుండగా.. ఈ సినిమా కోసం హైదరాబాద్ సమీపంలో 15 ఎకరాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇదిలావుంటే ఈ మూవీలో కథానాయికకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి శతమానం భవతి అనే సినిమాలో నటించారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ జోడి మళ్లీ జత కడుతుండడంతో భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్.ఎస్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.



# అమ్మానాన్నల విడాకులు తీవ్రంగా కలచివేసింది

**• నటి శృతిహాసన్ మనోగతం**



తల్లిదండ్రులు విడిపోతే పిల్లల జీవితాలు దుర్భరంగా మారుతాయి. ఒక్కోసారి తలకిందులవుతాయి. ముఖ్యంగా సినిమాపరిశ్రమలో విడాకుల వ్యవహారాలు చాలానే ఉన్నాయి. అందులో కమలహాసన్, సారికల ఎపిసోడ్ కూడా ఉంది. వారి కూతురే శృతిహాసన్. కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీక్రి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రుతి హాసన్ సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని తాజాగా వెల్లడించారు. ఇండస్ట్రీక్రి రావడానికి ముందు ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన చిన్ననాటి విషయాలు పంచుకున్నారు. తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న సమయంలోనే తాను జీవిత పాఠం నేర్చుకున్నట్లు చెప్పారు. తాను ఇండస్ట్రీక్రి రావడానికి ముందు నా జీవితంలో ఏం జరిగిందో చాలామందికి తెలియదు. నా తల్లిదండ్రులు విడిపోవడం నన్ను ఎంతో బాధించింది. వారిద్దరూ విడిపోయాక నేను అమ్మతో ఉన్నాను. అప్పటివరకు ఉన్న జీవితం ఒక్కసారిగా మారిపోయింది. చెన్నై నుంచి ముంబయి వచ్చేశాం. విలాసవంతమైన జీవితం దూరమైంది. అప్పటివరకూ మెర్సిడెస్ బెంజ్ కారులో తిరిగిన నేను లోకల్ ట్రైన్‌లో ప్రయాణించాను. రెండు రకాల జీవితాలు చూశాను. ఇండస్ట్రీక్రి వచ్చాక నాన్నతో ఎక్కువగా ఉంటున్నాను. విదేశాల్లో సంగీతం నేర్చుకున్నాను. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాను‘ అని చెప్పారు. శ్రుతిహాసన్ తల్లిదండ్రులు కమల్ హాసన్ , సారిక 2004లో విడిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం శ్రుతి 'కూలీ' సినిమాలో నటిస్తున్నారు. రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దీన్ని రూపొందిస్తున్నారు. నాగార్జున, ఉపేంద్ర తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న యాక్షన్ కథాంశంతో ఇది ముస్తాబవుతోంది. ఆగస్టు 14న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.

# రామ్ చరణ్ మైనపు విగ్రహం లాంచ్‌కి టైమ్ ఫిక్స్.. ఎక్కడ అంటే..!



చిరంజీవి తనయుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఒక్కో మెట్టు ఎక్కుతూ గ్లోబల్ స్టార్‌గా మారాడు. ఆర్ఆర్ఆర్ సినిమాతో రామ్ చరణ్ క్రేజ్ మరింతగా పెరిగింది. ఇప్పుడు బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే సినిమా చేస్తున్నాడు చెర్రీ. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బడా విజయం సాధించడం ఖాయం అని అంటున్నారు. ఇందుకు కారణం ఇటీవల పెద్ది గ్లింప్స్ రిలీజ్ కాగా, ఈ టీజర్ మూవీపై భారీ అంచనాలు పెంచింది. గ్లింప్స్ లో ప్రతి షాట్ కూడా అభిమానుల మనసులని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సినిమా రామ్ చరణ్ కెరీర్‌లోనే బెస్ట్ మూవీ కావడం ఖాయం అని అంటున్నారు.